# తనవరకూ వస్తే

"కృష్ణ"



అతన్ని చూస్తూనే ఉలిక్కిపడ్డాను.

అంతే...పరిసరాలూ, నే మున్న పరిస్థితులూ, అన్నీ మరిచిపోయి గుడ్లప్పగించి మరీ చూస్తూండి పోయాను వెర్రిగా.

అతను చిరునవ్వు నవ్వాడు అందంగా ...,

ఆకర్షణీయంగా ఉన్న అతని రూపానికి ఆ చిరునవ్వు ప్రత్యేకమైన ఎఫెక్ట్...

తగిన ఒడ్డూ, పొడవూ, అందమైన ముఖవర్చస్సూ, అతని ముఖానికీ పర్సనాలిటీకీ అమరినట్టున్న హిప్పీ క్రాపూ...

పెళ్ళికొడుకుగా అమ్మాయిలను సమ్మోహన పరచే రూపం. అయితే నేను ఇవన్నీ చూడటం లేదు కేవలం అతన్నే చూస్తున్నాను.

నే నెందుకు చూస్తున్నానో తెలియకుండా వెర్రిగా చూస్తున్నాను. అది పెళ్ళి చూపుల ఘట్టమనీ, పెళ్ళి చూపుల్లో పెళ్ళికూతురిగా నిర్ణయించబడిన నేను అతన్ని అంతగా చూడ కూడదనే స్పృహ కూడా లేకుండా చూస్తున్నాను.

ఇతను...ఇతను...

నా మెదడులో కొన్నేళ్ళక్రితం జరిగిన సంఘటన ఫ్లాష్‌బ్యాక్‌లా మెరిసింది.

నన్ను చూసిన మా వాళ్ళు తికమక పడ్డట్టున్నారు.

ఏమిటీ, పిచ్చిదానిలా అతని వంక అలా చూస్తూండి పోయిందేం అనుకున్నారో ... సిగ్గుపడదేం వెర్రిముఖం అనుకున్నారో... ? కొంపతీసి వీళ్ళిద్దరికీ ఇంతకు ముందే ప్రేమాయణం లేదు కదా అనుకున్నారో... ? మొత్తానికి తల దించుకోమంటూ నన్ను హెచ్చరించే వీల్లేక, "వినూ! ఇంక నువ్వు లోపలికి వెళమ్మా" అన్నారు నాన్నగారు.

నాన్నగారి పలకరింపుతో ఉలిక్కిపడి గబగబా లేచి లోపలికి వెళ్ళిపోయాను. కిటికీలో నుండి పెళ్ళికొడుకును చూసిన వదిన, నా వంక చూస్తూ "వినూ ... అతను ... అతను ..." అంది సందిగ్ధంగా.

"అవును...అతనే..." అన్నాను కోపంగా.

వదిన అయోమయంగా నా వంక చూసింది, ఇప్పుడు ఏమిటి చెయ్యడం అన్నట్టుగా ...


బయట నాన్నగారు వాళ్ళతో మాట్లాడ తున్నారు.

అంతా సజావుగా ఉన్నట్టుంది... అందరి గొంతులూ సంతోషంగా పలుకుతున్నాయి.

డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్.



వివాహము చేయుందా వేయ నవసరము లేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్రస్ఖలనములకు ఆయుర్వేద చికిత్స.
పోస్టు ద్వారా చికిత్స కలదు.
రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి,
ఫోన్: 700, 1010.




మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడెన్సా
లేపనముతో
చికిత్సను పొందండి
- శస్త్రచికిత్స
అవసరములేదు!

# తనవరకూ వస్తే

"వినూ, అబ్బాయి నచ్చాడా .. ?" చాలా సేపటి తరువాత అడిగింది వదిన.

నే నేదో చెప్పేందుకు నోరు తెరుస్తూండగానే, నాన్నగారు వాళ్ళను పంపించి లోపలికి వచ్చారు సంతోషంగా.

"వినూ, అతనికి నువ్వు నచ్చావట..." అన్నారు సంబరంగా.

అతనికి నేను నచ్చితే చాలు, అతను నాకు నచ్చకపోయినా ఫరవాలేదు ... పెళ్ళి అయిపోతుంది.

ఇదీ ఈ ఇరవయ్యో శతాబ్దంలో పెళ్ళి విషయంలో ఆడపిల్లల ఇష్టానికిస్తున్న విలువ.

వాళ్ళనుభవిస్తున్న స్వాతంత్ర్యం.. స్వేచ్ఛ.

నా ముఖంలో తానాశించిన భావం కనిపించకపోవడంతో నాన్నగారు నా వంక అనుమానంగా చూస్తూ, "వినూ, నీకు అబ్బాయి నచ్చాడు కదూ...?" అన్నారు.

"లేదు నాన్నగారూ ..." అన్నాను ధైర్యంగా.

నాన్నగారు తెల్లబోయారు.

ఆ జవాబును ఆయన ఆశించి ఉండరు... కనీసం ఊహించి కూడా ఉండరు.

"నువ్వు అబ్బాయిని బాగా చూశావామ్మా? అతనికేం తక్కువయింది ... ?" నేను అబ్బాయిని బాగా చూశాను అనే విషయం నాన్నగారికి తెలుసు ... అయినా అలా అడిగారంటే ఆయన ఎంతగా ఆశ్చర్యపోతున్నారో తెలుస్తూనే ఉంది.

"కావచ్చు నాన్నగారూ, అతను అందంగా ఉంటే ఉండవచ్చు. కానీ అతను నాకు నచ్చలేదు..."

"ఎందుకు ?" ఈ సారి నాన్నగారి స్వరం కఠినంగా ఉంది. నాకు భయంవేసింది. అప్పటివరకూ కూడగట్టుకున్న ధైర్యం చల్లగా జారిపోయింది.

నాన్నగారిని చూస్తే చిన్నప్పటి నుండీ నాకు భయమే ... నాన్నగారు కర్కోటకుడు, చండశాసనుడు కానిమాట నిజమే... అయినా ఆయన్ను చూస్తే అదోవిధమైన భయం ...

విడమర్చి చెప్పటం ఎలా...?

నేను మాట్లాడక పోడం చూసి నాన్నగారు అన్నారు–"వినూ, అబ్బాయి చూడ్డానికి చక్కగా ఉన్నాడు. మీ ఇద్దరికీ ఈడూ జోడూ సరిపోతుంది. కుర్రాడు బాగా చదువుకున్నాడు వెనక మంచి ఆస్తిపాస్తులున్నాయి. అన్నింటికీ మించి వాళ్ళడిగే కట్నం మనకు అందుబాటులో ఉంది. వాళ్ళు వద్దన్నా ఆ పాటి నీకు నే నెలాగూ ముట్టచెప్ప దల్చుకున్నాను తండ్రిగా. నువ్వంటే ఇష్టపడుతున్నాడు ... ఇక నీ అభ్యంతరం ఏమిటో నాకు అర్థం కావడంలేదు ..." అన్నారు, నచ్చచెబుతున్న ధోరణిలో ... కానీ ఆ గొంతులోని నిష్ఠూరం నాకు తెలుస్తూనే ఉంది.

నా అభ్యంతరం ఏమిటో విడమరచి ఎలా చెప్పాలో నాకు అర్థం కావడంలేదు...నిస్సహాయంగా వదిన వైపు చూశాను.

"కాదండీ ...అబ్బాయి... కండక్టరు..." వదిన నాకు సహాయంగా నసిగింది.

నాన్నగారు ఫెళ్ళున నవ్వారు ఆయన ముఖంలో ఇంతకు ముందున్న కోపం, అసహనం మాయమైపోయాయి.

"వినూ, కండక్టరు అయితే మాత్రం మనిషి కాడా... ? ఇంత చదువు చదువుకున్నావు ... ఇదేనా నీ ఆలోచనా ధోరణి ... వినూ, అబ్బాయి ఎమ్. కామ్. పాసయ్యాడు. వేరే ఉద్యోగానికి ట్రై చేస్తున్నాడు తప్పకుండా వస్తుంది ... అంతవరకూ ఖాళీగా ఉండటం ఎందుకని సరదాగా ఈ జాబ్ చేస్తున్నాడు..."

అవును. పాపం ఖాళీగా ఉండటం ఎందుకని ఈ పని చేస్తున్నాడు – కసిగా అనుకున్నాను.

నాన్నగారు నన్ను అర్థం చేసుకున్న తీరుకు నాకు మతిపోయింది. అతను కండక్టరు ఉద్యోగం చేస్తున్నాడని కాదు నా అభ్యంతరం! నీతిగా సంపాదించగలిగేదీ, భార్యను పోషించగలిగేదీ ఏ చిన్నపాటి ఉద్యోగమైనా నాకు అభ్యంతరం లేదు.

కానీ ... కానీ ... ఇతడు ... నాన్నగారికి విడమరిచి చెప్పడం ఎలా ...?

ఆ రోజు ...

బి. యస్సీ పరీక్షలు పూర్తయ్యాయి. ఇకముందు అంతా విశ్రాంతి ... మూడు రోజులు ఆ విశ్రాంతి సుఖాన్నీ, ఆనందాన్నీ ఇచ్చినా, ఆపైన మితిమీరిన విశ్రాంతి తగని చిరాకునూ, అయోమయ పరిస్థితినీ సృష్టిస్తుంది.

వదిన పుట్టింటికి ప్రయాణం అవుతూ

నన్నుకూడా సరదాగావెళ్ళిరద్దాం రమ్మంటూ బలవంతం చేయడంతో, సెలవులేకదా అంటూ నాన్నగారు పర్మిషన్ ఇచ్చారు.

సరదాగా ఇద్దరం బయలుదేరాం ... గంటో, అరగంటో లేటు అయితేనేంగాక, ఎలాగో బస్సులో ఎక్కాం. బస్సు కదులుతూనే నాన్నగారు వెళ్ళిపోయారు జాగ్రత్తలు చెప్పి. బస్సులో సీట్లన్నీ నిండిపోయాయి. కొంతమంది పాసింజర్స్ మాత్రం నించున్నారు ... అయినా బస్సు క్రిక్కిరిసి లేనందుకూ, కనీసం సుఖంగా నిలబడేందుకైనా చోటు దొరికినందుకూ, సంతోషంతో ఊపిరి తీసుకున్నాను.

నాకు అతిసమీపంగా వచ్చిన కండక్టరు చెయ్యి చాపాడు. పర్సులో నుండి డబ్బుతీసి అతనికిచ్చాను. ఊరిపేరు చెబుతూ, అతను నా చేతులోనుండి డబ్బు తీసుకుంటుండగా అతని చేతివేళ్ళు నా చేతిని స్పృశించాయి. నేను చటుక్కున తలెత్తి అతనివంక చూశాను.

అతని కళ్ళు, పెదవులు నవ్వుతున్నాయి: "ఎక్కడికి ... ?" అన్నాడు చిరునవ్వుతో. నేను చెప్పింది వినలేదేమో ...

చెప్పాను.

మనిషి బాగా చదువుకున్నవాడిలాఉన్నాడు. అప్పుడే కాలేజీనుండో, యూనివర్సిటీ నుండో సరాసరి బస్సులోకి వచ్చినట్లున్నాడు ... ఒకవేళ పొరపాటున అలా జరిగి ఉంటుంది...

ఇంతమాత్రానికి అతన్ని తప్పుగా అనుకోడం మాత్రం ఏం సంస్కారం...? నాకు నేను నచ్చ చెప్పుకున్నాను.

టికెట్‌కోసం చెయ్యిచాపాను.

అతను టికెట్ నా అరచేతిలో ఉంచుతూ అరచేతిని చటుక్కున నొక్కాడు. అతని అనవసరమైన ఈ స్పర్శ నాలో చిరాకునూ, జుగుప్సనూ కలిగించగా ముఖం చిట్లించుకుంటూ చెయ్యి లాక్కున్నాను.

అతను కావాలనే అలా ప్రవర్తిస్తున్నట్లుగా నాకు అర్థమైంది. చూసేందుకు చక్కగా చదువూ సంస్కారం ఉన్నవాడిలా ఉన్నాడు. ఖాకీనే అయినా ఖరీదయిన ఫ్యాషన్‌గా కుట్టించుకున్న బట్టల్లో హుందాగా, సినిమా హీరో కండక్టరుగా నటిస్తున్నట్లుగా ఉన్నాడు...అయినా ఇదేం పాడుబుద్ధి ...వెకిలితనం కాకపోతే... ఈసారి చిల్లర తీసుకునేప్పుడు అతని చెయ్యి నాకు తాకకుండా ఉండేందుకై జాగ్రత్తపడ్డాను... ఫలితంగా చిల్లర జారి క్రింద పడింది.

చిల్లర తీసుకునే నెపంతో అతను క్రిందికి వంగాడు. అతని తల నా శరీరాన్ని తాకుతోంది. అసహ్యంగా – ఊపిరి బిగపట్టి చోటు చేసుకుని ప్రక్కకు తొలిగాను. అతను చిల్లరతీసి నా చేతులో ఉంచాడు...

ఈసారి అతని అసహ్యకరమైన స్పర్శను భరించే పరిస్థితి నాకు తప్పలేదు ...

ఇదంతా చాలా మామూలుగా జరిగిపోయింది, వివరిదృష్టిలోనూ పడకుండా.

"పదండి...పదండి... వెనక్కునడవండి" అతను చేతులతో వెనక్కు నెడుతున్నాడు ...

ఈ సారి అతని చెయ్యి వదిన నడుంమీద పడింది. వదిన చివాలున వెనక్కు తిరిగి కోపంగా అతని ముఖంవంక చూసి చటుక్కున తప్పుకుంది.

వదిన మొహంలో కోపం ... అసహ్యం...

ఒకవేళ నేనే అపోహ పడ్డానేమో అనే అనుమానంతో నేను జాగ్రత్తగా అతన్నే గమనిస్తున్నాను.

"టికెట్ టికట్"... అంటూ మరో పల్లెటూరి స్త్రీ భుజం మీద చేతితో తాకాడు.

"ఏందయ్యోయ్..." వెర్రిగా చూస్తూ గుర్రుగా అడిగిందా స్త్రీ. ఆమె ధైర్యాన్ని మనస్సులోనే అభినందిస్తూ, ఆపాటి ధైర్యం ఇన్ని చదువులు చదువుకున్న నేను చెయ్యలేనందుకు సిగ్గుపడ్డాను.

"టికెట్...టికెట్..." అన్నాడు.

"గట్టమడిసి మీదబడి అడక్కుంటే టికెట్టు తీసుకోరా ఏంది...?" అందావిడ కోపంగా.

అతను ఏమీ మాట్లాడలేదు.

ఆ తరువాత ఆమే ఏమీ అనకుండానే డబ్బుతీసి ఇచ్చింది.

"అబ్బబ్బ ... ఈ ఆడవాళ్ళతో ఇదే చిక్కయ్యా!రద్దీగాఉన్నబస్సుల్లో ఎక్కుతారు. మాకు చెయ్యితగిలింది, మాకు కాలుతగిలింది.. అంటూ పోట్లాట. ఇంత జనంలో చెయ్యీ, కాలూ తగలకుండా ఎలా ఉంటుంది...?"

"నిజమే సార్...అంతగా ఎవరూ తాకకుండా ప్రయాణం చెయ్యాలనుకుంటే స్పెషల్‌బస్ వేయించుకుని పోతే పోలా...?" స్టాండింగ్ పాసింజర్స్‌లో మగవాళ్ళెవరో కామెంట్ చేస్తున్నారు.

నిజమే... అంత క్రిక్కిరిసిన బస్సుల్లో చెయ్యీ, కాలూ, శరీరానికి శరీరమూ తాకే మాట వాస్తవమే... కానీ యాదృచ్ఛికంగా జరిగిందానికీ, కావాలని జరిపిందానికీ గుర్తించలేని స్త్రీ ఉంటుందా...?

బస్సుల్లో ఇంతమంది ఆడా, మగా రాసుకుంటూ, త్రోసుకుంటూ ప్రయాణం

డ్రైవర్స్ అటూయిటూ చూస్తూ తోల్తారండి!
అందుకే ప్రమాదాలు జరుగుతుంటాయి!!



చేసు న్నా ప్రతిసారీ, ప్రతిచోటా ఇలాంటి గొడవలు రావు. కారణం ... ఆడవాళ్ళకు తెలుసు. ఇది సర్వసహజమైన విషయమేనని.

కావాలని చేసిన వెక్కడో మాత్రమే ఇలాంటి గొడవలు జరుగుతాయి. అవి వాళ్ళకు ... వాళ్ళకు మాత్రమే తెలుస్తాయి. అర్థమవుతాయి. కానీ ప్రక్కవాళ్ళకు మాత్రం అది యాదృచ్ఛికంగానే కనిపిస్తుంది. మేము దిగాల్సిన స్టేజీ రావడంతోనే వదినా, నేనూ బస్సుదిగాము.

"ఆఁ ... వీడెక్కడో బాగానే తన్నులు తినేట్టున్నాడు." అంది వదిన కోపంగా రిక్షా ఎక్కుతూ.

నాకు తెలుసు, ఆమె ఎవరిని గురించి అంటోందో. మౌనం అర్థాంగీకారం అన్నట్టుగా మౌనంగా ఉండిపోయాను.

"అయినా వీళ్ళకేదేంబుద్ధి... వేలూ, కాలూ తగిలించగానే ఏం జరిగిపోతుందో... ఛీ...ఛీ...వెకిలిమనుషులు...వెకిలివేషాలు..." విసుక్కుంటూ వదిన కామెంట్ చేస్తోంది.

"అదో తృప్తి వాళ్ళకు..."అన్నాను.

"ఆఁ...తృప్తీ గిప్తీ వదిలిపోతుంది ... కాస్త ధైర్యమున్న ఆడది తిగిరితే పళ్ళూ, గిళ్ళూ రాల్చేస్తుంది... మళ్ళీ ఇలాంటి వెధవ వేషాలు వెయ్యకుండా..." నేనే ఆ కండక్టరును అన్నంత కోపంగా అంటోంది.

"మనకా ధైర్యం లేకపోయింది ..." అన్నాను నిరాశగా.

"నిజమే... కానీ ...అందరూ మనలాగే ఉండరుగా...? మరికాస్త గొడవ జరిగితే ఇ ాక ఆ బస్సులో ఆవిడే అంతపనీ చేసి ఉండేది."

నాకూ నిజమే అనిపించింది.

రిక్షా ఇంటిముందుకు రావడంతో మా చర్చ అంతటితో ఆగిపోయింది.

* * *

వదిన ఈ సంఘటన అంతా కాకపోయినా కొంత కొంత చొప్పున చెప్పి మొత్తానికి "అతని "క్యారక్టర్" మంచిది కాదను కుంటా..." అంది చివరిగా.

నాన్నగారు, అమ్మ అందరూ కొంతసేపు మౌనంగా ఉండి పోయారు.

చివరకు నాన్నగారు అన్నారు, "చిన్నతనం కదమ్మా, పెళ్ళయితే అతనే సరిఅవుతాడు."

"అవునురా వినూ, ఇంత చిన్న కారణం చేత ఇంత మంచి సంబంధం కాదనుకోడం

# తనవరకూ వస్తే

మంచిదికాదు ..." అన్నాడు అన్నయ్య.

అవును! నాన్న, అన్నయ్య కూడా మగ వాళ్ళేగా ...

* * *

"వినుత గారికి, నమస్తే—"

మీరు వ్రాసిన జాబు అందింది. కారణాలతో సహా ఈ పెళ్ళి మీకు ఎందుకు ఇష్టం లేదో వ్రాశారు. ఇంత సూటిగా మీ అభిప్రాయాన్ని తెలిపినందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాను.

నిజమే ... అభిమానవతి అయిన ఏ ఆడపిల్లా తెలిసీ, తెలిసీ నావంటివాడిని పెళ్ళాడేందుకు ఇష్టపడదు.

## క్రొత్త ప్రోటీను !

ప్రపంచంలో పెక్కు దేశాలలోని ఆహార కొరతను తీర్చటానికి జపాను లోని టోక్యో విశ్వవిద్యాలయంలో ఒక క్రొత్త ప్రోటీనును కనుగొన్నారు. ఈ క్రొత్త ప్రోటీనును ముఖ్యంగా చంటి పిల్లల ఆహారంగా వుపయోగిస్తారు. టోక్యో విశ్వవిద్యాలయంలో పరిశోధనలు సాగిస్తున్న ఒక బంగ్లాదేశ్ శాస్త్రవేత్త ఈ ప్రోటీనును తయారు చేశాడు. ఈ ప్రోటీనును అభివృద్ధి చెందుతున్న దేశాలలో సమృద్ధిగా లభిస్తున్న ఒక రకం బఠాణీలు, ఇతర గింజలనుండి తయారుచేయవచ్చును. ఈ బంగ్లాదేశ్ ప్రొఫెసరు జపాను సందర్శించడం యిది రెండవసారి.

ఈజాబు పూర్తిగా చదవండి. ఆతరువాత కూడా నేనంటే మీకు అయిష్టంగా ఉంటే, వెంటనే మీరు జాబు వ్రాయండి. మీరు కోరిన ప్రకారం ఈ పెళ్ళిని డ్రాప్ చేసే ప్రయత్నం చేస్తాను. కానీ... వినుతగారూ... మీనుండి అలాంటి జాబును ఆశించడంలేదు నేను...

మిమ్మల్ని భార్యగా కోరుకుంటోంది నా హృదయం. వినుతగారూ, మూడు నెలల క్రితం అనుకుంటాను మా చెల్లాయి జ్యోతితో కలిసి ఒక పెళ్ళికి వెళ్ళాల్సి వచ్చింది. మా చెల్లి మీకు తెలీదు కదూ... బంగారుబొమ్మ... నా ప్రాణం. అఫ్‌కోర్స్, చెల్లాయి అంటే ప్రేమలేని అన్నయ్యలు ఉండరనుకోండి నాకు మరో పాలు ఎక్కువ, అంతే.

బస్సు బాగా రద్దీగా ఉంది. కండక్టరు పనికి అలవాటుపడిన నా కళ్ళు ఆ బాధ్యతను నిర్వర్తిస్తున్న ఆ బస్సు కండక్టరును అనుకోకుండానే గమనిస్తున్నాయి.

అతను... అతను ... నా చెల్లెని అనవసరంగా, అసహ్యంగా తాకుతూ నించున్నాడు. నేను పరిశీలనగా చూశాను...అది...అంతే... జ్యోతి తప్పుకునేందుకు వీల్లేక, అసహ్యంగా ముఖం చిట్లిస్తూ, ఎక్కడయినా కాస్త కాలు పెట్టేందుకు చోటు దొరుకు తుందేమో! అన్నట్లు చుట్టూ చూస్తోంది.

ఆ క్షణంలో అతని మీద నాకు చాలా కోపం వచ్చింది. అతన్ని బయటికి గుంజి చితక తన్నాలనిపించింది. అతను నాకా క్షణంలో రావణాసురుడిలా, నా చెల్లి అసహాయ స్థితిలో ఉన్న సీతలా కనిపించారు.

నా మనస్సు కోపంతో ఉడికిపోతుంది. ఏదో ఒక నెపంతో అతనితో తగవు పెట్టుకోవాలనుకుంటున్న నా మనస్సును నా అంతరాత్మ హెచ్చరించింది.

"రోజూ నువ్వు చేస్తున్న పనేమిటి?"

రోజూ నేను చేస్తున్న బుద్ధితక్కువ పనులు గుర్తుకువచ్చి ఖిన్నుడనై అతనికి బుద్ధి చెప్పే ఆలోచన మానుకున్నాను.

వినుతగారూ! ఆదిగో ఆ క్షణంలోనే నాకు తెలిసి వచ్చిందండీ ... నే నెంత వెధవ పని చేసేవాడినో ... ప్రతి స్త్రీలోనూ స్త్రీత్వాన్ని వెదికే నేను ఎంత అధముడినో ... స్త్రీలో నా చెల్లి, నా తల్లి కూడా ఉంటారు. అందుకే అంటారు, తనవరకూ వస్తే కానీ తెలీదని. అది నా విషయంలో నిజమే అయింది.

వినుత గారూ ! నా మనస్సు విప్పి మీ ముందుంచాను... ఇప్పటికీ మీకు అభ్యంతరం ఉంటే, అది కేవలం నా దురదృష్టంగా అనుకుంటాను. రిప్లయ్ ఇస్తారు కదూ, నెగెటివ్ రిప్లయ్ రాదని ఆశిస్తూ—'విజయ్"

వెంటనే లెటర్ పాడ్ తీసుకుని విజయ్‌కు లెటర్ వ్రాశాను. "విజయ్... ఐ లైక్ యూ అండ్ ఐ లవ్ యూ..."

"వినుత"